

## ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వాలి

**పోడూరు :** గుమ్మలూరు శివారు కొత్తపేటలో ఆ గ్రామ ఉపాధ్యాయులందరూ కలిసి 'మన ఊరి బడిని కాపాడుకుందాం' అనే నినాదంతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులను కలిసి మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను జాయిన్ చేయమని కోరారు. నాణ్యమైన విద్యను చేరువలో అందిస్తున్నామని దూర ప్రాంతాలకు చిన్నారులను పంపొద్దని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి రాజశేఖర్ మాట్లాడుతూ గత 2, 3 సంవత్సరాల నుంచి మన గ్రామ పాఠశాలలు వదిలి వందల మంది విద్యార్థులు లక్షలు వెచ్చించి ప్రయివేటు పాఠశాలకు వెళ్లారని చెప్పారు. ఇది విద్యారంగానికి పెను ముప్పు అన్నారు. తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలకు చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు ఆకర్షితులై కొంతమంది వారి బిడ్డలను చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రమాదేవి, డి.క్షేమమూర్తి, డి.మాధవి, కుమార్ రాజా, వి.రజని, ఎం.శ్రీనివాసరావు, ఎంపి.రావు పాల్గొన్నారు.



# ఆక్వా ఆశలు ఆవిరి..!

- 26 శాతం సుంకం విధింపుతో రొయ్య రైతుకు తీవ్ర నష్టం
- ధర పతనం కావడంతో అయినకాడికి అమ్ముకుంటున్న రైతులు
- సిఎం చంద్రబాబు ఆదేశాలతో 100 కౌంట్ రూ.220కు కొనుగోలు
- ధర మరింత తగ్గిపోతుందేమోనని ముమ్మరంగా పట్టుబడులు
- పరిస్థితి ఇలాగే కొనసాగితే క్రాప్ హాలిడే తప్పదంటున్న ఆక్వా రైతులు

**ప్రజాశక్తి - భీమవరం**

ఒకప్పుడు డాలర్ పంటగా పిలవబడిన రొయ్యల సాగు పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా మారింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆక్వా ఉత్పత్తులపై 26 సుంకం విధింపుతో ఆక్వా రంగం ఆశలు ఆవిరైపోతున్నాయి. ఇదే అదునుగా చూసుకుని ఆక్వా ఎగుమతిదారులు విపరీతంగా ధరలు తగ్గించారు. దీంతో రొయ్యల ధరలు పతనం కావడంతో రైతులు పంటను అయినకాడికే అమ్ముకుంటున్నారు. మరో రెండు రోజుల్లో ధరలు మరింత తగ్గుతాయనే ప్రచారం సాగడంతో రొయ్యల పట్టుబడులు ముమ్మరం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే క్రాప్‌హాలిడే తప్పదని రైతులు హెచ్చరిస్తున్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుందుడుకు నిర్ణయాలు జిల్లాలోని ఆక్వా రైతులపై పెను ప్రభావం చూపుతున్నాయి. ట్రంప్ టారిఫ్ వార్‌కు ఇప్పటికే స్టాక్ మార్కెట్ పతనమైంది. దీంతో జిల్లాకు చెందిన పెద్దసంఖ్యలో ఇన్వెస్టర్లు కోట్లలో నష్టపోయారు. ముఖ్యంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఆక్వా ఉత్పత్తులపై 26 శాతం సుంకంతో ఆక్వా రంగంతోపాటు అనుబంధ రంగాలు కూడా దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1.10 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు ఉంది. ప్రతియేటా నాలుగు లక్షల టన్నుల రొయ్యలు ఉత్పత్తి అవుతున్నాయి. దీనిలో సుమారు 3.5 లక్షల టన్నుల వరకు విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆక్వా ఉత్పత్తులు అధికంగా ఎగుమతి అయ్యేది ఇక్కడి నుంచే. అటువంటి ఆక్వా రంగం ట్రంప్ నిర్ణయంతో అతలాకుతలమైంది. భారత సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన 26 శాతం సుంకం బుధవారం నుంచి అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో ఎగుమతిదారులు చేతివాటం చూపిస్తున్నారు. వారు నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేస్తున్నారు. అదీ మీకు నచ్చితేనే అమ్మండి, లేకపోతే లేదు అని రైతుల ముఖం మీద చెబుతున్నారు. ఇదిలా ఉంటే సుంకం విధించకముందే కొనుగోలు చేసిన రొయ్యలకూ తగ్గిన ధరల ప్రకారం సొమ్ము చెల్లిస్తామని చెబుతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చంద్రబాబు ఆదేశాలతో 100 కౌంట్ రూ.220కు కొనుగోలు**

ఆక్వా రంగంలో ఏర్పడిన సమస్యలను ఆక్వా రైతులు మంత్రులు, ఎంఎల్ఎల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఆక్వా ఎగుమతిదారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అమెరికా సుంకాల పేరుతో ఆక్వా రైతులకు వచ్చే ధర తగ్గించొద్దని కోరారు. 100 కౌంట్‌కు రూ.220 ధరగా నిర్ణయించారు. ఆక్వా రైతులు, నిపుణులు, ప్రభుత్వ అధికారుల భాగస్వామ్యంతో ఎంపెడా ప్రతినిధులు, ఎగుమతిదారులు 11 మందితో ఇప్పటికే కమిటీ కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఆక్వా రంగంలో ఏర్పడిన సమస్యలపై అధ్యయనం చేయనుంది. ప్రస్తుత పరిస్థితుల నుంచి ఆక్వా రైతులను గట్టెక్కించే దిశగా ఆలోచన చేసేందుకు చర్యలు ముమ్మరం చేస్తుంది. అదే క్రమంలో జిల్లాలో మంగళవారం వంద కౌంట్ రొయ్యలకు రూ.220 ధర ఇచ్చి ఎగుమతిదారులు కొనుగోలు చేశారు. అయినప్పటికీ తమకు క్వింటాకు రూ.20కుపైగా నష్టం వస్తుందని రైతులు వాపోతున్నారు.

**అమెరికా విధించిన సుంకం అమల్లోకి**

ఆక్వా ఉత్పత్తులపై అమెరికా విధించిన 26 శాతం సుంకం బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. అయితే ఇప్పటికే ఎగుమతిదారులు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. 30, 40 కౌంట్ రొయ్యలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించట్లేదు. ట్రంప్ ప్రకటన నాటి నుంచే వీటి ధరలను అమాంతంగా తగ్గించారు. ఈ రెండు కౌంట్ల ధరలు రూ.60 నుంచి రూ.100 వరకు తగ్గించేశారు. ప్రస్తుతం 60, 70 కౌంట్ రొయ్యలే కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే సుంకం అమల్లోకి రాకమునుపే కొనుగోలు ఈ విధంగా ఉంటే అమల్లోకి వచ్చాక పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో ఒకటి, రెండు రోజుల్లో ధరలు మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ప్రచారం సాగడంతో పట్టుబడులు ముమ్మరం చేశారు.

**క్రాప్ హాలిడే దిశగా ఆక్వా రైతులు**

సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు అమెరికా విధించిన సుంకం కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఇప్పటికే ఆక్వా రైతులంతా రోడ్డుపైకెక్కి ఆందోళనలు చేపడుతున్నారు. అమెరికాలో 40, 50, కౌట్ రొయ్యలకు మాత్రమే సుంకం విధిస్తే ఇక్కడకు వేరే దేశాలకు వెళ్లే 100 కౌంటు రొయ్యలను విపరీతంగా ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆక్వా రైతులంతా సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమన్వయంతో ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి, రెండు రోజుల్లో స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా క్రాప్‌హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు.

### ప్రభుత్వం ఆదుకోవాలి

**యర్రంశెట్టి శ్రీనివాస్, ఆక్వా రైతు, బాలేపల్లి**




సీడ్ నాణ్యత ఉండట్లేదు. ఫీడ్ ధరలు అధికంగా ఉన్నాయి. సాగులో రకరకాల వైరస్‌లు వేధిస్తున్నాయి. వీటినుంచి ఇంకా కోలుకోక ముందే 26 శాతం సుంకం విధిస్తే ఎలా. ఇదే అదునుగా చేసుకుని ఎగుమతిదారులు వారు నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. ఇప్పటికే ధరలు తగ్గించారు. మరో రెండు రోజుల్లో ధరలు మరింత తగ్గుతాయని చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆక్వా రైతులను ఆదుకోవాలి. లేకపోతే ఆక్వా రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది.

### గిట్టుబాటు ధర కల్పించాలి

**కె.అప్పారావు, ఆక్వా రైతు, మొగల్లు**



ఎన్నో ఏళ్ల నుంచి నేను నాలుగు ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నాను. ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి రాలేదు. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్నాం. ఈ సమయంలో సుంకం పేరుతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాం. ఎగుమతిదారులు కూడా చేతివాటం చూపిస్తున్నారు. ఇలాగైతే సాగు చేయడం ప్రశ్నార్థకమే. ప్రస్తుత పరిస్థితుల్లో గిట్టుబాటు ధర కల్పిస్తే తప్ప రైతులకు మేలు జరగదు. ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆక్వా రైతుల పరిస్థితి దారుణంగా ఉంటుంది.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ నాగరాణి**

**ప్రజాశక్తి - భీమవరం**

బలహీన వర్గాలు గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణ శాఖ ఇఇలు, డిఇలు, ఎఇలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలతో గృహ నిర్మాణాలపై సమీక్షించి మాట్లాడారు. సొంతిల్లు కట్టుకోవాలనేది ప్రతి ఒక్కరి జీవిత కల అని, వారి కలను మీ ద్వారా నెరవేర్చేందుకు కృషి చేయడం ఎంతో అదృష్టంగా భావించాలని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ఆర్థిక భారంతో ఉన్న మధ్యతరగతి కుటుంబాల కలలను నెరవేర్చడానికి అదనపు సాయాన్ని అందిస్తోందని, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఎస్‌సి, బిసిలకు రూ.50 వేలు, ఎస్‌టిలకు రూ.75 వేలు అదనపు సాయాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, దీన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. జిల్లా గృహ నిర్మాణాల ప్రగతిలో రాష్ట్రంలో కింద నుంచి 12వ స్థానంలో ఉందని, ఇది సరైంది కాదని హెచ్చరించారు. రానున్న పది రోజుల్లో కనీసం 10వ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభలో నిలదీస్తా

**టీచర్ ఎంఎల్‌సి గోపీమూర్తి**



గోపీమూర్తికి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

**ప్రజాశక్తి - పెనుమంట్ర**

ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం చట్టసభలో నిలదీసి అడుగుతానని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పొలమూరు, మాముడూరు, జుత్తిగ, పెనుమంట్ర, ఆలమూరు, మార్టేరు గ్రామాల్లోని వివిధ హైస్కూళ్లలో ఉపాధ్యాయులను కలిసి పలు ఉపాధ్యాయ సమస్యలు గురించి అడిగి, తెలుసుకొని మాట్లాడారు. ఈ సందర్భంగా తన గెలుపు కోసం కృషి చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సభ దృష్టికి తెచ్చి, వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యకర్తలు కర్రి సాయి రెడ్డి, డిఎన్‌వి.సత్యనారాయణ, నీలం రామ్మోహన్, ఉపాధ్యాయులు సిహెచ్.రామకృష్ణ, కె.కృష్ణారెడ్డి, చిన సూర్యనారాయణ రెడ్డి, శిరం విశ్వనాథం పాల్గొన్నారు.



వీరవాసరంలో సిపిఎం నేతల ఆందోళన



ఆకివీడులో..



ఉండిలో..

# పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించుకోవాలి

**జిల్లాలో సిపిఎం ఆధ్వర్యాన నిరసనలు**

**ప్రజాశక్తి - వీరవాసరం**

బిజెపి ప్రభుత్వం నొప్పి తెలియకుండా పెంచేస్తున్న గ్యాస్ ధరను తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు నవుడూరు సెంటర్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయడం దుర్మార్గమని విమర్శించారు. పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు తక్షణం తగ్గించాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేతా జ్యోతిబసు, అయినపూడి బాబూరావు, లింగం సత్యనారాయణ, పాలా కోటేశ్వరరావు, యాళ్ళబండి నారాయణమూర్తి, కిలాడి సత్యనారాయణ, మైగాపుల త్రిమూర్తులు, కుడిపూడి పెద్దిరాజు, జుత్తిగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**యలమంచిలి :** పెంచిన వంట గ్యాస్ ధరలను ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చించినాడలోని స్థానిక శెట్టిబలిజపేట వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు దేవ సుధాకర్, మాచవరపు సుబ్బారావు, మహిళా నాయకులు జిల్లెళ్ల ప్రశాంతి, చెల్లుబోయిన కనకదుర్గ, చెల్లుబోయిన సుశీల, కె.సీత మహాలక్ష్మి, చెల్లుబోయిన చంద్రావతి, పుల్లారావు పాల్గొన్నారు.

**ఉండి :** పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా నాయకులు ధనికొండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉండి మెయిన్ సెంటర్లో మండల కార్యదర్శి చీర్ల శేషు అధ్యక్షతన గ్యాస్ బండలతో నిరసన తెలిపారు. అనంతరం ధనికొండ శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజలు జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతుంటే గ్యాస్‌పై 50 రూపాయలు పెంచి సామాన్యునిపై గుదిబండ వేశారని విమర్శించారు. గ్యాస్‌పై పెంచిన 50 రూపాయల వడ్డనను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కొట్టాడ వెంకటేశ్వరరావు, రామకూరి వెంకటరత్నం, చీర్ల శ్రీనివాస్, నక్కా వెంకటేశ్వరరావు, మోపిదేవి రాము రుద్రరాజు విజయరామరాజు పాల్గొన్నారు.

**ఇరగవరం:** పెంచిన గ్యాస్ ధరను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామన మునిస్వామి డిమాండ్ చేశారు. ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో గ్యాస్ బండతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని లేని పక్షంలో మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్యనారాయణ, నీలాపు ఆంజనేయులు, నీలాపు ఏసు, శాంతకుమారి, లక్ష్మీ పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం:** కేంద్ర ప్రభుత్వం ఒకేసారి గ్యాస్ బండపై రూ.50 పెంచడం దారుణమని సిపిఎం మండల నాయకులు కండెల్లి సోమరాజు పేర్కొన్నారు. పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని కోరుతూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నవాబుపాలెం అంబేద్కర్ సెంటర్ వద్ద గ్యాస్ బండతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు కండెల్లి సోమరాజు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కండెల్లి రమేష్ బాబు, కె.విజయ, రుద్రా సత్తమ్మ, ఉండ్రాజవరపు కుమారి, కండెల్లి కుమారి, పి.సుజాత, ఉండ్రాజువరపు మార్తమ్మ పాల్గొన్నారు. స్థానిక పోలీస్ ఐ ల్యాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడారు. ధరలు పెంచాలనుకోవడం దుర్మార్గమన్నారు. పట్టణ కమిటీ సభ్యులు జవ్వాది శ్రీను మాట్లాడారు. కార్యక్రమంలో గొన్నాబత్తుల నాగేశ్వరరావు, నరమాల కృష్ణ, శిద్దిరెడ్డి శేషు, యడవల్లి వెంకట దుర్గారావు, తోట శ్రీను, పతివాడ నాగేంద్రబాబు, రావి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**ఆకివీడు :** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం ఏరియా కార్యదర్శి కె.తవిటి నాయుడు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యాన పాత బస్టాండ్ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తవిటి నాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పెంకి అప్పారావు, డోకల రవితేజ, బి.వర్మ, బి.కళ్యాణి, షేక్ వలీ, రంగా పెట్ట పాండురంగారావు, ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

**కాళ్ల :** కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రాతళ్లమెరకలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో శాఖా కార్యదర్శి తిరుమాని శ్రీనివాస్, సభ్యులు దాసి బాలయ్య, రామలక్ష్మి, సుబ్బారావు పాల్గొన్నారు.

**పాలకోడేరు :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి శేషాపు అశ్రియ్య డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకురాలు దున్న మరియమ్మ, మహిళలు అన్నపూర్ణ, సంధ్య, మహాలక్ష్మి, డి.మరియమ్మ , చిరంజీవి, హరి నారాయణ పాల్గొన్నారు.

**పెనుమంట్ర :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి కోడి శ్రీనివాస ప్రసాద్ అన్నారు. బ్రాహ్మణ చెరువు వాటర్ ట్యాంక్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో శీలం శ్రీను, కోడి మోహన్, తానేటి అంకాలమ్మ, శీలం ధనలక్ష్మి, కోడి లక్ష్మి, కొప్పిశెట్టి లక్ష్మి, బొక్కా నాగమణి, గుబ్బల సుబ్బలక్ష్మి, లావణ్య, నందిని పాల్గొన్నారు.

**తణుకు :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో తణుకు నరేంద్ర కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడారు. మోడీ ధరలు తగ్గించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సిపిఐ నాయకులు పుట్టా అమ్మిరాజు, బొద్దాని మురళీకృష్ణ, మందుల ముత్తయ్య, బొద్దాని కృష్ణకిషోర్, పత్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

**నరసాపురం :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక 22వ వార్డులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలపైన రోజు రోజుకూ ధరల భారాలు మోపుతోందన్నారు. ఒకపక్క విద్యుత్తు భారాలను మరో పక్క నిత్యావసర వస్తువుల పెట్రోల్ గ్యాస్ ధరలను పెంచుకుంటూ పోతూ ప్రజలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కోరాడ బద్రి, నోములు కొండ, బూడిద జోగేశ్వరరావు, నాయకులు పొన్నాడ మల్లేష్, కె.సోమేశ్వరరావు, కోరాడు పార్వతి, టంకాని సుజాత పాల్గొన్నారు.



యలమంచిలిలో..



కాళ్లలో..





పాలకోడేరులో..

## ప్రభుత్వ విధానాలతో పేదల బతుకులు దయనీయం

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్**



భరద్వాజ స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు, ఆయన కుటుంబ సభ్యులు

**ప్రజాశక్తి - ఆచంట**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో పేద, మధ్య తరగతి ప్రజల బతుకులు మరింత దిగజారుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. కరుగోరుమిల్లి గ్రామంలో సిపిఎం జిల్లా నాయకులు అమరజీవి వత్సవాయి భరద్వాజ పునర్నిర్మాణ స్మారక స్తూపావిష్కరణ కార్యక్రమం, 31వ వర్ధంతిని సిపిఎం మండల కార్యదర్శి పి.మోహన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ప్రస్తుతం సామాన్య ప్రజానీకం సంక్షేమాన్ని మరిచి బడా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులకు సేవలు చేస్తూ వారి ఆస్తులు ఎదగడానికి దోహదపడుతున్నారని విమర్శించారు. సిపిఎం జిల్లా నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు భరద్వాజ అని, శ్రమదానం చేయిస్తూ ప్రజల మన్ననలు పొందిన భరద్వాజ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, సర్పంచి అల్లం పద్మావతి సూర్యప్రకాష్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ స్తూపాన్ని పునర్నిర్మాణం చేయించిన భరద్వాజ బామ్మర్ది విశ్వనాధ్ రాజును సిపిఎం జిల్లా నాయకులు కొనియాడారు. ముందుగా భరద్వాజ చిత్రపటానికి ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, సర్పంచి అల్లం పద్మావతి సూర్యప్రకాష్, భరద్వాజ భార్య సత్యవతి కుమారుడు శ్రీనివాస్, జిల్లా నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ, వెంకటలక్ష్మి, సిపిఎం సీనియర్ నాయకులు ఇందుకూరి సూర్యనారాయణ, నాయకులు కొప్పిశెట్టి ప్రసాద్‌రావు, కొప్పుశెట్టి బాబూరావు, బండి సత్యవరప్రసాద్, జోగి సత్యనారాయణ, బొర్రా ధర్మారావు, పిల్లి శ్రీరాములు, కత్తుల శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జెండాను కేతా గోపాలన్ ఆవిష్కరించారు. అనంతరం కరుగోరుమిల్లి సిపిఎం సీనియర్ నాయకులు కొప్పుశెట్టి వీరన్న స్మారక స్తూపం వద్ద సిపిఎం జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుసుమే జయరాజు, సిర్రా నరసింహమూర్తి, టి.బుల్లబ్బాయి, నాయకులు తోటపల్లి సత్యనారాయణ, బండి రంగారావు, కొండేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## మిస్ తెలుగు యుఎస్ఎ అందాల పోటీల్లో వీరవాసరం మండల యువతి చూర్ణికప్రియా

**ప్రజాశక్తి - వీరవాసరం**




అమెరికాలో తెలుగు వారు నిర్వహించే మిస్ తెలుగు యుఎస్ఎ అందాల పోటీల్లో వీరవాసరం మండలం చింతలకోటిగరువు పంచాయతీ పరిధిలోని నడపవారిపాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి చూర్ణిక ప్రియా తుది ఇరవై మంది జాబితాలో నిలిచింది. మహిళా సాధికారిత, మహిళల నాయకత్వం ప్రతిభ, తెలుగు వారి సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేస్తూ అమెరికాలో తెలుగు వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహించుకుంటున్నారు. అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో యుఎస్ఎ 2025 అందాల పోటీల్లో మొత్తం ఐదు వేల మంది పాల్గొనగా ఇరవై మందిని ఫైనల్‌కు ఎంపిక చేశారు. తుది జాబితాలో వీరవాసరం మండలం యువతి ఉండడంతో ఆమె విజయాన్ని స్థానికంగా పలువురు కోరుకుంటున్నారు. అమెరికాలోని డల్లాస్‌లో మే 25న గ్రాండ్ ఫైనల్ జరగనుంది. చూర్ణిక ప్రియా ఈ అందాల పోటీలలో విజయం సాధించాలంటే తెలుగువారి ఓట్లే కీలకంగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారంతా ఈ ఓటింగ్‌లో పాల్గొనవచ్చు, అత్యధిక ఓట్లు సాధించినవారికి విజయం వరించే అవకాశం ఉంది. చూర్ణిక ప్రియా తండ్రి కొత్తపల్లి రాంబాబు కొత్తపల్లి భాస్కరావు సేవా ట్రాస్టు స్థాపించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. చూర్ణిక ప్రియా హైదరాబాద్ గీతం యూనివర్సిటీలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసి ప్రస్తుతం అమెరికాలో సెంట్రల్ ఫ్లోరిడా యూనివర్సిటీలో ఎంఎస్ కంప్యూటర్ సైన్స్ చదువుతోంది. శాస్త్రీయ నృత్యంలో ప్రావీణ్యం ఉన్న ఆమె సుమారు రెండు వందల వరకూ స్టేజ్ షోల్లో తన ప్రతిభను ప్రదర్శించింది. అందాల పోటీల్లో తన కుమార్తెకు విజయం చేకూరేలా గోదావరి వాసులంతా తమ ఓటుతో మద్దతు తెలియజేయాలని ఆమె, ఆమె తండ్రి రాంబాబు సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు.

## ఈదురుగాలులు.. చిరుజల్లులు

**ప్రజాశక్తి - గణపవరం**

మండలంలో వరిచేలు కోతలకు సిద్ధంగా ఉన్న తరుణంలో బుధవారం ఆకాశం మబ్బులు పట్టి ఈదురుగాలులు వీయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 11,700 ఎకరాల్లో వరిసాగు చేపట్టారు. ప్రస్తుతం వరిచేలు కోతలకు సిద్ధంగా ఉన్నాయి. చిలకంపాడు కాశిపాడు ప్రాంతంలో మాసూళ్ల పనిలో రైతులు ఉన్నారు. ఈ సమయంలో పగలు ఎండ, సాయంత్రం మబ్బులు, చిన్నపాటి వర్షంతో చేతికి వచ్చిన పంట నోటికి అందకుండా పోతుందేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గణపవరంలో మబ్బులు పట్టిన ఆకాశం

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## మలేరియా అధికారి వై.లక్ష్మణరావు

**తాడేపల్లిగూడెం :** పరిసరాల పరిశుభ్రత పాటించుట ద్వారా వ్యాధులకు దూరంగా ఉండొచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.లక్ష్మణరావు తెలిపారు. బుధవారం కడకట్ల, యాగర్లపల్లి ఆరోగ్య కేంద్ర పరిధిలోని 31, 32, 22, 23 వార్డుల్లో ఆరోగ్య కార్యక్రమాల అమలు, కీటకజనిత వ్యాధులపై అవగాహన సదస్సు కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు రమణ, సరస్వతి, జ్యోతి, పద్మ, అంగన్వాడీ, ఆశాలు జ్యోతి పాల్గొన్నారు.

# పంట కాలువల్లో చెత్త వేస్తే చర్యలు : బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం :** కాలుష్య నియంత్రణకు కాలువలో ఎటువంటి వ్యర్థాలు వేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. పెంటపాడు మిడ్ లెవల్ కాలువ ఆధునీకరణ పనుల నిమిత్తం బుధవారం పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పంట కాలువల్లో చెత్త వేసే వారి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండలం జనసేన అధ్యక్షుడు పుల్లా బాబి, దర్శిపర్రు గ్రామ సర్పంచి కోలా శేషు వేణి, అధికారులు పాల్గొన్నారు.

# ఎపి నిట్‌లో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం

**తాడేపల్లిగూడెం :** విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారా ఖ్యాతి గడించవచ్చని కాకుండా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అర్జున అవార్డు గ్రహీత, భారతీయ కబడ్డీ క్రీడాకారిణి రీతూ నేగి సూచించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్(ఎపి నిట్)లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ క్లబ్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రీతూ నేగి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించి అంతర్జాతీయ క్రీడాకారుల స్థాయికి ఎదగాలన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడానికి నిత్యం కఠిన సాధనతోపాటు అటలపై ఇష్టాన్ని పెంచుకోవాలని తెలిపారు. అనంతరం అతిథులను ఆచార్యులు శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు, జ్ఞాపికలను అందజేశారు. డీన్లు డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ కె.హిమ బిందు, డాక్టర్ జి.రీలిష్ కుమార్, అసోసియేట్ డీన్‌లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ కిరణ్ తీపర్తి పాల్గొన్నారు.

# ఉపాధిహామీ మండలాధికారి బదిలీ

**పెనుమంట్ర :** మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ గా, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అదనపు ప్రోగ్రాం ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న పెనుగొండ మండలానికి బదిలీ అయ్యారు. బుధవారం బదిలీ అయిన మండలంలో ఆయన విధుల్లో చేరారు.

# సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**మొగల్తూరు :** మొగల్తూరు మత్స్య సహకార సంఘం నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి, మత్స్య శాఖ ఎపి ఎల్ఎల్ఎస్.రాజు పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా మోకా ఏడుకొండలు, కార్యదర్శి కొల్లాటి ముత్యాలరావు, డైరెక్టర్లుగా బర్రె పెద్దిరాజు, కొల్లాటి భోగరాజు, కర్రి మూలస్వామి, మోకా రాంబాబు, వాటాల లక్ష్మణస్వామి, మల్లాడి వెంకటేశ్వరరావు, వాటాల సోమరాజులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని అధికారులు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని నాయకులు గుబ్బల నాగరాజు, మామిడి చెట్టు సత్యనారాయణ, పాల రాంబాబు, కొల్లాటి గోపి, దొంగ స్వామి, వాటాల దుర్గరాజు, కలిదిండి కుమార్ బాబు అభినందించారు.

# మానవత ఆధ్వర్యాన మజ్జిగ చలివేంద్రం

**పెనుమంట్ర :** మండలంలోని మార్టేరు గ్రామ మీదుగా వెళ్లే బాటసారులు, వెంకన్న స్వామి ఉత్సవాలను చూసేందుకు వచ్చే యాత్రికుల దాహం తీర్చి స్థానిక మానవత సంస్థ అందరి ప్రశంసలు పొందుతోంది. ఈ మజ్జిగ చలివేంద్రాన్ని మానవత జిల్లా ప్రతినిధి, విశ్రాంత ఉపాధ్యాయులు కొత్త సత్యనారాయణ మూర్తి, మానవత మండల అధ్యక్షులు, విశ్రాంత పీడీ క్రాంతి కృష్ణారెడ్డి, ప్రతినిధులు సిఎస్ఆర్.రెడ్డి, బి.శ్రీనివాసరావు, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం నిర్వహిస్తున్నారు.

# నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**పాలకోడేరు :** పాలకోడేరు సహకార సంఘం సహకారంతో భీమవరం మదర్ నెస్ట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సొసైటీ వద్ద గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉదయం 9:30కు వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్నారు. దీనిలో భాగంగా గ్రామంలో వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పివిఎల్.నరసింహరాజు మాట్లాడారు. ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ ఇయర్‌లో భాగంగా జిల్లాలో కొన్ని సొసైటీలో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, దీనిలో భాగంగానే తమ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సేవా సమితి సభ్యులు డాక్టర్ గాదిరాజు కృష్ణంరాజు(హాస్పిటల్ బాబు), రాజుకుమార్ రాజు, భీష్మనారాయణ, కెవిఎస్.సూర్యనారాయణ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న సొసైటీ సిబ్బంది

# ఆక్వా రైతులను ఆదుకోవాలి

## రైతు సంఘం జిల్లా కమిటీ

**భీమవరం :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు స్వభావంతో వాణిజ్య యుద్ధానికి తెర లేపారని, దీనిలో భాగంగా ఆక్వా రంగం కుదేలైందని, తక్షణం ఆక్వారైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరామ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకప్పుడు పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాలు ఆక్వా క్యాపిటల్ మారుస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఏమయ్యారని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పిహెచ్‌సి తనిఖీ

**గణపవరం :** పిప్పర పిహెచ్‌సిని బుధవారం జిల్లా వైద్యాధికారి గీతాబాయి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న ఫార్మసీ స్టాక్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచాలని ఆదేశించారు. ఎండ తీవ్రంగా ఉందని రోగులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన వారికి ద్రావణం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక డాక్టర్ సంతోష్ రెడ్డి, పబ్లిక్ నర్సు వి.అనసూయకుమారి పాల్గొన్నారు.

# ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపులను వినియోగించుకోవాలి

**పాలకొల్లు రూరల్ :** మండలంలోని కాపవరం సచివాలయం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంప్ బుధవారం నిర్వహించారు. ఈ క్యాంపులో డాక్టర్ ప్రతాప్ కుమార్ బిపి, షుగర్, ఇతర వ్యాధులున్న వారికి పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఎస్ఎం సుజ్జానమని, ఎంఎల్ హెచ్‌పి యువతేజ, హెల్త్ అసిస్టెంట్ తారకస్వామి, డిజి.సురేష్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఆర్అండ్‌బి శాఖా మంత్రి పర్యటన

**తణుకు రూరల్ :** ఆర్అండ్‌బి శాఖా మంత్రి బిసి.జనార్దన్ రెడ్డి గురువారం తణుకు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. తణుకు పట్టణ పరిధిలోని ఆరవ వార్డులో నిర్మించిన ఎపి నూతన భవనాలను ప్రారంభించనున్నారు. ఆయనతోపాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మ పాల్గొంటారని తణుకు ఇన్‌ఛార్జి ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**పాలకొల్లు రూరల్ :** మండలంలోని వెలివెల గ్రామంలో బుధవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న లోవోల్టేజ్ సమస్య కూటమి ప్రభుత్వంలో తీరిందన్నారు. విద్యుత్ డిఇ రామకృష్ణ, ఎఇ శ్రీనివాస్, సర్పంచి కందుల వెంకటేశ్వరరావు, కోడి విజయభాస్కర్, డాక్టర్ శశి, చెల్లబోయిన సహదేవుడు, కంచిబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# చోరీ సొత్తు స్వాధీనం

**తాడేపల్లిగూడెం :** రైలుబండిలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తాడేపల్లిగూడెం జిఆర్‌పి సబ్ ఇన్‌స్పెక్టర్ పి.అప్పారావు తెలిపారు. బుధవారం తాడేపల్లిగూడెం జిఆర్‌పి పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నిడదవోలు న్యూ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద రైలుబండిలో దొంగతనాలకు పాల్పడుతున్న ఆదిలక్ష్మిని దుద్దార్జి ఆయన వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.3,70,000 విలువ చేసే సుమారు 30 గ్రాముల బంగారం వస్తువులు, 18 సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకుని సదరు ముద్దాయిని కస్టడీలోకి తీసుకున్నట్లు తెలిపారు.





విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేస్తున్న పారిశ్రామికవేత్త

# విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

**ఆచంట :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల ఐక్యతను చాటుతాయని, విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉత్సాహం పెరిగి మానసిక ఒత్తిడికి దూరంగా ఉండగలరని కొడమంచిలి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లాగళ్ల రఘు అన్నారు. కొడమంచిలిలోని చిలుకూరి జానకి భూలక్ష్మి సూర్యకాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం దాతలు డాక్టర్ సిహెచ్.రంగారావు, నెక్కంటి భాస్కర్ నాగేశ్వరరావు(యుఎస్ఎ) ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను బహూకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రఘు మాట్లాడుతూ క్రీడాకారులను చైతన్య పరచడానికి విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిఎస్ఎస్ఆర్ జి.రామకృష్ణ, ఎస్ఎంసి ఛైర్మన్ జీవకరుణ్, డ్రిల్ మాస్టర్ ఎంఎస్ఎస్‌వి.చిరంజీవి దాతలను అభినందించారు.

# సీసీ కెమెరాలపై అవగాహన

**ఉండి :** దైనందిన జీవితంలో సిసి కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయని ఉండి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి, ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు అన్నారు. ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఆకివీడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలపై అవగాహన సదస్సులో పాల్గొన్న జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో దొంగతనాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలంటే గ్రామాలలో, దుకాణాలు, ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి అన్నారు. దాతలు పోలీసులకు సహకరించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, టిడిపి మండల అధ్యక్షులు కె.నాగరాజు, జనసేన మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, తోట శ్రీరాములు పాల్గొన్నారు.

# పలుచోట్ల పోషణ పక్వాడ

**వీరవాసరం :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణపక్వాడ కార్యక్రమాన్ని బుధవారం వడ్డిగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలకు పోషణపై కౌన్సెలింగ్ , అనుబంధ పోషకాహారం అలవాటు చేయడం, ఆహారంలో వైవిధ్యం వంటి అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ భీమవరం ప్రాజెక్టు అధికారి పికెఐ.లక్ష్మీకాంతం, సరోజిని, వైద్యసిబ్బంది, శాంతి, చిట్టి, ప్రియాంక, బేబీ సరోజిని పాల్గొన్నారు.

**యలమంచిలి :** 7వ పోష్టికాహార పక్షోత్సవం ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మండలంలోని ప్రతి అంగన్వాడీ సెంటర్లో విలేజ్ లెవెల్లో జరుగుతున్నాయని సిడిపిఒ ఇందిర అన్నారు. బుధవారం మండలంలోని ఆర్యపేట, మేడపాడు గ్రామాల్లో పోష్టికాహార పక్షోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్ ఎండి హసీనా, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణకుమారి, జ్యోతి, సుమిత్ర, మహాలక్ష్మి రజని, రమాదేవి, జ్యోతి, శ్రీలక్ష్మి, శాంత కుమారి, సీత, అనసూయ హాజరయ్యారు. **పెనుమంట్ర :** గర్భిణులు, బాలింతలు, మహిళల ఆరోగ్య పరిరక్షణ ఐసిడిఎస్ లక్ష్యమని పెనుమంట్ర ప్రాజెక్ట్ సిడిపిఒ అంగర కృష్ణకుమారి అన్నారు. బుధవారం పోషణ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని మార్టేరు 4, 8 అంగన్వాడీ కేంద్రాలలోను, పంపనవారిపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి.వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. **మొగల్తూరు :** పౌష్టికాహారంతో అనారోగ్యం దరిచేరదని మొగల్తూరు పిహెచ్‌సి వైద్యులు కె.లక్ష్మీకాంతి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఒ బి.ఉర్మిల అధ్యక్షతన పౌష్టికాహార పక్షోత్సవాలు బుధవారం ప్రారంభించారు. జెడ్‌పిటిసి సభ్యులు తిరుమని బాపూజీ, వైస్ ఎంపిపి తైరా సుబ్బారావు, ఎంపిటిసి ఎన్నాబత్తుల ఉషారాణి, ఎంఇఒ యు.శామ్యూల్ జాన్ పాల్గొన్నారు.

**పాలకొల్లు రూరల్ :** మండలంలోని దిగమర్రు కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో ఏడవ పోష్టికాహార పక్షోత్సవం నిర్వహించారు. సూపర్వైజర్ మల్లేశ్వరి, కె.చైతన్య, అంగన్వాడీలు జె.రామలక్ష్మి, జి.పావని కుమారి, ఎల్.దానమ్మ పాల్గొన్నారు.

# ఫుడ్ లైసెన్స్ తప్పనిసరి


**పాలకొల్లు :** ఆహార పదార్థాల తయారు, అమ్మకం చేసేవారు కేంద్ర ప్రభుత్వ నియమాలు అమలు చేయాలని ఫుడ్ సేఫ్టీ సంస్థ సూపర్వైజర్ కలకంద ప్రవీణ్ కుమార్ చెప్పారు. పాలకొల్లు ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం జరిగిన నియోజకవర్గ స్థాయి సెమినార్‌లో ఆయన కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. చిన్న సంస్థ నుంచి పెద్ద సంస్థ వరకూ ఫుడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే లక్ష జరిమానాతో పాటు జైలు శిక్ష పడుతుందని చెప్పారు. ఎంపిడిఒ సోమేశ్వరరావు, ఎపిఒ ప్రసాద్ మాట్లాడుతూ వ్యాపారం చేసేవారు ప్రజల ఆరోగ్యం గురించి కూడా ఆలోచించాలని కోరారు. ఫుడ్ సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిసి రోడ్లు ప్రారంభం

**వీరవాసరం :** మత్స్యపురి గ్రామంలో ఉగాది ఉత్సవాలు, పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా పలు సిసి రోడ్లను భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) బుధవారం ప్రారంభించారు. రూ.37 లక్షలతో మొత్తం ఏడు సిసి రోడ్లను ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కారిమెల్లి శాంతిప్రియ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ అప్పారావు, వివిధ శాఖల అధికారులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఇస్రో యువ శాస్త్రవేత్త శిక్షణకు దండగర్ర విద్యార్థినులు

**తాడేపల్లిగూడెం :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్(ఐఐఆర్ఎస్) దేశవ్యాప్తంగా 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండగర్రకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు మైలం ప్రదీప్తి, చిలుకూరి పద్మశ్రీ ఎంపికైనట్లు హెచ్ఎం సిహెచ్.చంద్రశేఖర్ తెలిపారు. మే 18 నుంచి 31 వరకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో జరిగే శిక్షణ కార్యక్రమానికి వీరు హాజరవుతున్నారన్నారు. ఉపగ్రహాలు, రాకెట్ల తయారీ, క్రయోజెనిక్ టెక్నాలజీ, రిమోట్ సెన్సింగ్, మిసైల్స్‌ల మ్యాపింగ్, డీప్ స్పేస్ నెట్వర్క్, రేడియో టెలి మెట్రీ ట్రాకింగ్, లాంచర్, రోవర్లు, స్పేస్ ప్రోబ్, గగన్యాన్ వంటి వాటిపై శాస్త్రవేత్తలతో ముఖాముఖి, శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షా 50 వేల మందికి పైగా అప్లికేషన్లు రిజిస్ట్రేషన్ అవ్వగా వాటిలో ఇస్రో 350 మందిని సెలెక్ట్ చేసిందన్నారు. వీరిద్దరూ వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన పేద విద్యార్థులు. భవిష్యత్తులో తమ విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు.



స్కూలును ప్రారంభిస్తున్న ఛైర్మన్ హనుమంతరావు

# భాష్యం బ్లూమ్స్ ది గ్లోబల్ స్కూల్ ప్రారంభం

**తణుకు :** భాష్యం బ్లూమ్స్ ది గ్లోబల్ స్కూల్(సిబిఎస్ఇ) 21వ బ్రాంచ్‌ను తణుకులో ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన భాష్యం విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఈ నూతన స్కూల్ ద్వారా నూతన విద్యా విధానాన్ని అందించడానికి, సాంకేతిక ఆధునిక సదుపాయాలతో విద్యార్థులకు నూతన శిక్షణా పద్ధతులు, క్రియాశీలత, సృజనాత్మకతను ప్రోత్సహించే దిశగా రూపొందించబడిందని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి, వారి భవిష్యత్తు అవకాశాలను మరింత విస్తరించడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అనంతరం భాష్యం మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్, డాక్టర్ కె.బ్లెస్సీ, డాక్టర్ ఎం.వి.ప్రకాష్ వంటి విశిష్ఠ వ్యక్తులు ఉన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఎంటె.విశాలక్ష్మి, భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఎ.శ్రీమన్నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జి.పాండురంగారావు, పేరెంట్స్ శేఖర్, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు

**ఉండి :** రైతులు పండించిన ప్రతి గింజను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని, రైతుకిచ్చిన అధికార్య వర్గ్యిరి స్థానిక ఎంఎల్ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. బుధవారం ఉండి మార్కెట్ యార్డ్ లో మండల వ్యవసాయాధికారి బి.సంధ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ 2025 సీజన్‌కు సంబంధించి రైతులు పండించిన ఆఖరి గింజ వరకూ కొనుగోలు చేయించే బాధ్యత తనకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన పంటను నాటి రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి ఐదు నెలలు గడిచినప్పటికీ రైతులకు డబ్బులు ఖాతాలలో జమ అయ్యేవి కావని, కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సేవా కేంద్రాల ద్వారా తమకు నచ్చిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించి, 48 గంటల్లో రైతు ఖాతాలోకి డబ్బు జమ అయ్యేలా చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. రైతులు అప్పుల చేసి పంటలు పండించే అవసరం టిడిపి ప్రభుత్వంలో రాదని అన్నారు. ఇప్పటికే రైతు సంక్షేమం కోసం పంట కాలువలు, మురుగు బోదెలు దాతల భాగస్వామ్యంతో ప్రక్షాళన చేయించామని, దీనివల్ల గత వర్షాకాలంలో పంట ముంపునకు గురై, పంట నష్టపోయిన రైతు లేడని అన్నారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖకు నిధులు కేటాయించకుండా ఐదు సంవత్సరాలు ఇరిగేషన్ నిధులను దుర్వినియోగం చేశారని, కానీ నేడు ఇరిగేషన్ శాఖకు నిధులు కేటాయించి పంట కాలువల పనులు పూర్తి చేయిస్తున్నామన్నారు. అనంతరం రాయిలీపై రైతులకు 7 పవర్ టిల్లర్లను, 13 పవర్ స్ప్రేయర్లను, 16 బ్యాటరీ స్ప్రేయర్లను, 50 క్వింటాళ్ల మినుములను, 40 క్వింటాళ్ల పెసలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, గోదావరి డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ కనాదారి మురళీకృష్ణరాజు, ఉండి డిసి వైస్ ఛైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు, టిడిపి మండల అధ్యక్షులు కమిలెరెల నాగరాజు, జనసేన మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, పేరిచర్ల బాలరాజు, కన్నెగ వెంకన్న, గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆహార పదార్థాల కల్తీతో క్యాన్సర్

## ఎంఎల్ఎ బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం :** ఆహార పదార్థాల కల్తీ వల్ల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆత్మబంధువులం సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లిగూడెం పట్టణంలోని డిఆర్ గోయెంకా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల్లో అత్యధికంగా క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నాయన్నారు. ఇటీవల ఉంగుటూరులో నిర్వహించిన శిబిరంలో ఆరుగురు క్యాన్సర్ బాధితులను గుర్తించడం జరిగిందన్నారు. శరీరంలో గడ్డలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, అశ్రద్ధ చేయడం వల్ల ప్రాణాలపైకి వస్తుందన్నారు. ఆహార పదార్థాల కల్తీని అపవలసిన అవసరం ఉందన్నారు. ఒక్క క్యాన్సర్ పరీక్షకు రూ.10 వేలు ఖర్చు అవుతుందన్నారు. క్యాన్సర్ శిబిరాల నిర్వహణ ఖర్చుతో కూడుకున్నప్పటికీ ఇటువంటి శిబిరాలు తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆత్మ బంధువులం సేవా సంఘం వారికి మరిన్ని సేవలు చేసే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మబంధువులం సేవా సంఘం వ్యవస్థాపకులు ఉపాకిరణ్, అధ్యక్షుడు విజ్ఞ దుర్గాప్రసాద్, బిజెపి కళా కేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు, అడబాల నారాయణమూర్తి పాల్గొన్నారు.

# వాతావరణంలో మార్పులు

## రైతుల్లో గుబులు

**ఆకివీడు :** ఒకపక్క ఎండ, మరోపక్క ఆకాశం మేఘావృతం రెండూ తట్టుకోలేని పరిస్థితి నెలకొంది. మంగళవారం రాత్రి 7 గంటల నుంచి సుమారు రాత్రి 10 గంటల వరకు తీవ్రమైన గాలులు భారీగా వీచాయి. ఆకాశం మొత్తం మేఘావృతమైంది. రోడ్డు మీద ఉన్న సైకిల్ లేచిపోయిన పరిస్థితి. ఇసుక తుపాను మరిపించే వాతావరణం నెలకొంది. భారీ ఎత్తున ఇసుకతో కూడిన గాలులు రావడంతో జనాలు ఇబ్బంది పడ్డారు. నడవలేక రోడ్ల పక్కకి వెళ్లిపోయారు. రోడ్డు మొత్తం బూడిద వ్యాపించింది. అక్కడక్కడ భారీ వృక్షాలు నేలకు ఒరిగాయి. చినకాపవరం, కుప్పనపూడి, ఆకివీడు గ్రామాలలో ఈ చెట్ల కారణంగా విద్యుత్ వైర్లు తెగిపోయాయి. రాత్రి 11 వరకు మండలంలో ఎక్కడా కరెంట్ లేదు. అక్కడక్కడ వాన తుంపర్ల పడ్డాయి. కొద్దిసేపు వాతావరణం రైతుల్ని బెంబేలెత్తించింది. సగం పైగా వరి కోతలు జరుగుతున్నాయి. మరికొన్ని పూర్తయి రాశుల మీద ఉన్నాయి. ఈ స్థితిలో రైతు బిక్కుబిక్కుమంటూ ఆందోళనతో గడపాల్సి వచ్చింది. అయితే తెల్లవారేసరికి వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఉదయం 8 గంటలకే ఎండ మొదలైంది. మధ్యాహ్నం 11 గంటలకు రోడ్లు మొత్తం ఖాళీ అయిపోయాయి. సాధారణంగా ఇక్కడ గత 20 రోజులుగా 33 డిగ్రీల నుంచి 35 డిగ్రీల వరకు ఎండలు కాస్తున్నాయి. అయితే బుధవారం 37, 38 డిగ్రీల వరకు ఎండ తీవ్రత నమోదైందని అధికారులు చెబుతున్నారు. ఈ భారీ ఎండల ప్రభావంతో రోడ్లు మొత్తం ఖాళీ అయిపోయాయి. మొత్తం మీద ఎండ, మేఘాలు కలిసి రైతుల్లో ఆదుకుంటున్నాయి.

# నేటి తరానికి శ్రీరామరాజు ఆదర్శం

**పాలకోడేరు :** శ్రీరామరాజు తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని, అయినా తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు పోరాడారని, నేటి తరానికి శ్రీరామరాజు ఎంతో ఆదర్శమని సిపిఎం మండల కార్యదర్శి శేషపు ఆర్యం అన్నారు. శ్రీరామరాజు వర్థంతిని సిపిఎం మండల కమిటీ సభ్యులు దున్న మరియమ్మతో కలిసి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. బుధవారం గొల్లలకోడేరు గ్రామానికి చెందిన కమ్యూనిస్టు నేత, మాజీ సర్పంచి గాదిరాజు శ్రీరామరాజు 34వ వర్థంతి వేడుక గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న శ్రీరామరాజు విగ్రహానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సిపిఎం నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా శ్రీరామరాజు పనిచేసే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు. శ్రీరామరాజు ఆదర్శానికి చెందినవారం అయిపోయినప్పటికీ నిత్యం పేద ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై పనిచేశారని చెప్పారు. పేదల కోసం జైలు జీవితం కూడా గడిపారని గుర్తు చేశారు. ఇటువంటి మహోన్నత వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. శ్రీరామరాజు కుమారుడు మాజీ సర్పంచి గాదిరాజు సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ తన తండ్రి ఆశయసాధనకు అనుగుణంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శ్రీరామరాజు మనవడు గాదిరాజు రవి, గ్రామస్తులు బత్తిన నాగేశ్వరరావు, సింహాచలం, వీరస్వామి పాల్గొన్నారు.



శ్రీరామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

# భర్త వివాహేతర సంబంధం

## మహిళ ఆత్మహత్య

**మొగల్తూరు :** మండలంలోని ముత్యాలపల్లి పంచాయతీ పరిధి గిరిద్ర వంపు గ్రామానికి చెందిన వివాహిత బంధన హేమలత(26) మృతదేహానికి బుధవారం పోస్టుమార్టం నిర్వహించి ఆమె బంధువులకు అప్పగించామని ఎస్ఐ జి.వాసు తెలిపారు. సంఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎటిమెర్లి గ్రామానికి చెందిన తిరుమల శెట్టి హేమలతకు ఐదు సంవత్సరాల కిందట గిరిద వంపు గ్రామానికి చెందిన బంధన రమేష్‌తో వివాహమైంది. వీరికి మూడు సంవత్సరాల వయసు గల కుమార్తె ఉంది. రమేష్ రెండు సంవత్సరాలుగా గల్ఫ్‌లో ఉండి ఇటీవల గ్రామానికి వచ్చాడు. రమేష్‌కు వేరే మహిళతో వివాహేతర సంబంధం ఉంది. దీనిపై భార్యాభర్తల మధ్య కొన్ని రోజులుగా వివాదం నెలకొంది. దీనికి ఆత్మహానం కూడా తన భర్తను సమర్థించడంతో ఇంటిలోని ఫ్యాన్‌కు ఉరేసుకుని హేమలత ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె మృతదేహానికి తహశీల్దార్ కె.రాజకిషోర్ శవ పంచనామా చేశారు. నరసాపురం ఏరియా ఆసుపత్రి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం బంధువులకు అప్పగించామని ఎస్ఐ తెలిపారు.

# ర్యాపిడ్ శ్యాండ్ ఫిల్టర్ ప్రారంభం



**నరసాపురం :** మండలంలోని లక్ష్మణేశ్వరం రూరల్ భారీ మంచినీటి పథకం ప్రాజెక్టు వద్ద రూ.2.6 కోట్లతో నిర్మించిన ర్యాపిడ్ శ్యాండ్ ఫిల్టర్ ను వ్యవసాయ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బుధవారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్‌తో కలిసి ప్రారంభించారు. బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, జనసేన కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మేకల సతీష్ పాల్గొన్నారు.